పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, తెదేపా నాయకులు

28 నుంచి నాటిక పోటీలు

ఒంగోలు (గ్రామీణ), సూస్టేటుడే: ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కొప్పోలు కళా పరిషత్ ఆధ్వర్యంలో ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు గ్రామంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రాత్రి 8 గంటల నుంచి రెండు నాటికల ప్రదర్శన జరిగేలా ప్రణాళిక చేశారు. చివరి రోజు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు సదరు పోస్టర్లను స్థానిక గుంటూరు రోడ్డులోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆవిష్కరించారు.

బాజపా బలోపేతానికి కృషి

ఈనాడు,
ఒంగోలు: బాజపాను సంస్థాగతంగా బలోపేతం చేయడం అందరి లక్ష్యం కావాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పందిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అబియాన్ రాష్ట్ర కన్వీనర్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సూచించారు. ఒంగోలు రిన్సో కళాశాలలో జరుగుతున్న బాజపా కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి రెండో రోజు శుక్రవారం ఆయన హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పార్టీ సీనియర్ నాయకులు శివ, సురేష్, షేక్ బాజీ, ఆదిలక్ష్మి తదితరులు పార్టీ ఎదుగుదలకు ఏం చేయాలనే దానిపై కార్యకర్తలతో చర్చించారు. దేశంలో బాజపా ఎదిగిన ప్రస్థానాన్ని వివరించి, అందరి లక్ష్యం ఒకటే కావాలన్నారు. సమావేశంలో బాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర సెల్స్ కో కన్వీనరు నిడమానూరి సూర్య కల్యాణ చక్రవర్తి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కావూరి వాసు, జిల్లా మాజీ అధ్యక్షుడు శివారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

ఆర్మీలో చేరతా..

మాది కందుకూరు. తల్లిదండ్రులు షేక్ షాకీర్, ఆబిదా. ఎంబీఏ చదువుతున్నా. సుమారు 10 ఏళ్ల నుంచి త్రైక్వాండో సాధన చేస్తున్నా. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో 10 బంగారు పతకాలు సాధించా. 6 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని వెండి, కాంస్య పతకాలు దక్కించుకున్నా. అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణిస్తా. దేశ సైన్యంలో చేరాలన్నది తన లక్ష్యం. -షాహిద్

త్రైక్వాండోలో పతకాల మోత!

కందుకూరు పట్టణం, సూస్టేటుడే:
(క్రీడల్లో రాణిస్తే గుర్తింపుతో పాటు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉపాధ్యాయులు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకున్నారు. విద్యార్థి దశ నుంచే తమకిష్టమైన ఆత్మరక్షణ(త్రైక్వాండో) సాధన ప్రారంభించారు. పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శిక్షకులు అబ్దుల్‌సలాం, పి.అఖిల్ సహకారంతో నైపుణ్యాలు పెంచుకున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారి లక్ష్యాలను ఇలా వివరించారు.

ఆత్మరక్షణ కోసం

నా తల్లిదండ్రులు వై.మాలకొండారెడ్డి, పద్మిత. మాది కందుకూరు. బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నా. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలకు ఆత్మరక్షణ విద్య అవసరమని త్రైక్వాండో సాధన చేస్తున్నా. మొదట్లో కష్టం అనిపించినా ప్రస్తుతం బాగా అలవాటైంది. జాతీయ స్థాయిలో సీనియర్స్ విభాగంలో ఓ కాంస్యం, రాష్ట్ర స్థాయిలో 10 బంగారు పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలన్నది తన లక్ష్యం. -వై.భవ్యశ్రీ

వైద్యుడిగా సేవ చేస్తా..

కందుకూరు పట్టణంలోని కోటారెడ్డినగర్ మాది. తల్లిదండ్రులు పి.ప్రమోద్‌నందం, సంధ్యారాణి. ఎంబీబీఎస్ పూర్తి చేశా. త్రైక్వాండోలో శారీరక, మానసిక దృఢత్వం వస్తుందని కొన్నేళ్లుగా సాధన చేస్తున్నా. దిల్లీ, గుజరాత్, బెరంగాబాద్‌లలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించా. రాష్ట్ర స్థాయిలో 13 బంగారు, 6 వెండి పతకాలు దక్కించుకున్నా. భవిష్యత్తులో వైద్యుడిగా ప్రజలకు సేవ చేయాలన్నది తన లక్ష్యం. -పి.సాయిచరణ్‌తేజ

క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం

మాది కందుకూరు. తల్లిదండ్రులు వై.మాలకొండారెడ్డి, పద్మిత. బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. పదేళ్ల నుంచి త్రైక్వాండో సాధన చేస్తున్నా. ఇప్పటివరకు జూనియర్, సీనియర్స్ విభాగాల్లో 3 సార్లు జాతీయ, 7 సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలన్నది తన లక్ష్యం. -వై.భాస్కరిరెడ్డి

చీమకుర్తి శివారు సినిమాహాలు ప్రాంతంలో రహదారి ఇలా..

గుంతల్లో నీరు.. చూడకుంటే బేజారు

చీమకుర్తి, పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి భారీ గాలులతో కురిసిన వర్షం వల్ల ఒంగోలు-కర్నూలు రహదారిలోని వివిధ ప్రాంతాల్లో గోతుల్లో నీరు చేరి వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు. చీమకుర్తి బైపాస్ రహదారి తూర్పు, పడమర వైపు కూడళ్లు, సినిమాహాలు ప్రాంతం, గ్రానైట్ ప్రాంతాల్లో రహదారిపై భారీ గోతులు ఏర్పడ్డాయి. రాత్రి వేళ గుంతలను అంచనా వేయలేక ద్విచక్ర వాహన దారులు నానా పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ర.భ.శాఖ గోతులకు తక్షణం మరమ్మతులు చేయించాలని వాహన దారులు కోరుతున్నారు. -సూస్టేటుడే, చీమకుర్తి

ఉద్యానశాఖాధికారిపైన సస్పెన్షన్ వేటు

కందుకూరు, గుడ్లూరు: నిబంధనలకు విరుద్ధంగా మామిడి తోటలకు నష్ట పరిహారం చెల్లించినందుకు ఉద్యానశాఖాధికారిణి బి.జ్యోతిని సస్పెండ్ చేసినట్లు సబ్కలెక్టర్ సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. గుడూరు మండలం చేపూరులో బీఏసీఎల్ పరిశ్రమకు సంబంధించి జరిగిన భూసేకరణలో రైతులకు చెందిన మామిడి తోటలకు పరిహారం చెల్లించారు. ఇందులో కొందరి తోటల్లోని చెట్లకు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తం చెల్లించినట్లు గత నెలలో ఉన్నతాధికారులు నిర్వహించిన విచారణలో తేలింది. దీంతో జ్యోతిని సస్పెండ్ చేసినట్లు సుబ్బారెడ్డి చెప్పారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.80 లక్షల వరకు అవకతవకలు జరిగినట్లు సమీకరాం. జ్యోతి 2025 నుంచి కందుకూరు, అంతకుముందు ఉలవపాడు ఉద్యానశాఖాధికారిణిగా పనిచేశారు.

'హామీల అమలులో విఫలం'

మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

ఒంగోలు (గ్రామీణ): సార్వత్రిక ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తి విఫలమైందని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ విమర్శించారు. స్థానిక సంతపేటలోని ఐఎంఏ హాలులో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తోడు దొంగల్లా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాధనం దోపిడీ, అవినీతి తప్ప ప్రజా పాలన జనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రైతన్న పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే, రైతుల భూములను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీవై పార్టీ ప్రజా బలోపాం యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా హరి తదితరులు పాల్గొన్నారు.

గృహ గణనపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రాజాబాబు

నాలుగు రోజుల్లో గృహ గణన పూర్తి చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, సూస్టేటుడే: జిల్లా వ్యాప్తంగా గృహ గణనను నాలుగు రోజుల్లో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, గత జనాభా లెక్కలతో పోల్చితే ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా ప్రతిపాదిత వృద్ధికి, వాస్తవ సర్వేకు ఉన్న వ్యత్యాసంపై ఆరా తీశారు. సర్వేలో ఎక్కడా లోపాలు లేకుండా పకడ్చుదీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రారంభంలో పోల్చితే గత వారంలో మంచి పురోగతి కనిపించిందని, ఈ సర్వేను వేగవంతం చేయాలన్నారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి రావత్, సెన్సస్ డైరెక్టర్ నివాస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమరావతి నుంచి వీడియో సమావేశం నిర్వహించారు. డీఆర్వో శ్రీదేవిరెడ్డి, నగరపాలక కమిషనర్ వెంకట కృష్ణయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు మధ్య చర్చి కమిటీ ఎన్నికలు

ఒంగోలు, సూస్టేటుడే: ఒంగోలులోని ప్రత్యాశ జనరేట్ మెమోరియల్ బాప్టిస్ట్ (జేఎంబీ) చర్చి ఎన్నికల ప్రక్రియ పోలీసు బందోబస్తు మధ్య శుక్రవారం జరిగింది. చర్చిలో కార్యక్రమాల నిర్వహణ పట్ల క్రైస్తవుల్లో తీవ్ర వివాదం నెలకొంది. దీంతో చర్చి స్టాండింగ్ కమిటీకి శుక్రవారం ఎన్నికలు నిర్వహించాలని అధికార యంత్రాంగం నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 13 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా ఐదుగురే అర్హులవ్వగా ఎన్నిక యాయారు. మిగిలిన ఏడు స్థానాల కోసం శుక్రవారం పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. పాస్టర్ డి.జె.అగస్టిన్ వర్గం ఎన్నికల్లో పాల్గొనగా పాస్టర్ కొనేటి వర్గం ఈ ఎన్నికలను బహిష్కరించింది. మొత్తం 3,300 ఓటర్లకు 1,471 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామీణ సీఐ శేషగిరిరావు, సింగరాయకొండ సీఐ శ్రీహరి ఆధ్వర్యంలో సుమారు 200 మందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. గత ఆనుభవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండేలా చర్చి ప్రాంగణాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఓటర్లను తనిఖీ చేసిన తర్వాతనే ఓటింగ్‌కు అనుమతించారు. సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగియటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి పొద్దుపోయేవరకు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. పోలీసులు చర్చి పరిసరాల్లో పహారా కాస్తున్నారు.

ఓటింగ్‌లో పాల్గొనే వారిని తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

మైనింగ్ కార్యకలాపాలపై డ్రోన్ సర్వే

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై డ్రోన్ ద్వారా సర్వే చేయించనున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. అధికారిక కార్యకలాపాలు, నేర రోడ్డు ప్రమాదాల నివారణ, మిస్సింగ్ ప్రయోజనాల కోసం డ్రోన్ వినియోగం, సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆమరావతిలోని సచివాలయం నుంచి శుక్రవారం రాష్ట్ర ఐటీ, ఎలాక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో ప్రత్యాశి గాంచిన గ్రానైట్ గనులు ఉన్నాయని, అక్కడి పరిస్థితిని త్వరలో డ్రోన్ ద్వారా సర్వే చేయిస్తామని పేర్కొన్నారు.

విజయవాడ డివిజన్‌లో రైళ్ల రద్దు

రైల్వేస్టేషన్(విజయవాడ), సూస్టేటుడే: విజయవాడ డివిజన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
రైళ్ల వివరాలు..(23వ తేదీ నుంచి 25వరకు, 30వ తేదీ, జూన్‌1)
67213/67214 విజయవాడ-తెనాలి
17267/17268 కాకినాడ పోర్ట్-విశాఖపట్నం
67259/67260 బిట్రగుంట-విజయవాడ
67263/67264 మచిలీపట్నం-విజయవాడ
67273/67274 విజయవాడ-ఒంగోలు
67285,67286 రాజమహేంద్రవరం-విశాఖపట్నం

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలోకి కి రూ.లలో)
చెన్నకేశవ్: బ్రాయిలర్ పారందర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 209, చికెన్ స్కిన్‌లెస్- 236

జీజీహెచ్ న్యూరాలజీ విభాగానికి అధునాతన యంత్రం

ఒంగోలు నగరం: జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి న్యూరాలజీ విభాగంలో ఆత్యాధునిక వ్యాధి నిర్ధారణ పరికరం అందుబాటులోకి వచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసిన నర్స్ కండక్షన్ స్టడీ (ఎన్‌సీఎస్), ఎల క్ట్రోమయోగ్రఫీ మిషన్‌ను శుక్రవారం సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, ఆ విభాగం వైద్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.3 లక్షల విలువచేసే ఈ పరికరంతో నరాలు, కండరాల సమస్యతో బాధపడుతున్న రోగులకు కచ్చితత్వంతో కూడిన పరీక్షలు చేయవచ్చన్నారు. ఇది న్యూరాలజీ విభాగంతోపాటు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ వంటి విభాగాల రోగులకు సహాయకారిగా ఉంటుందన్నారు. ప్రారంభ కార్యక్రమంలో న్యూరాలజీ వైద్యనిపుణులు డాక్టర్ నటరాజ్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీఎస్ మిషన్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఇతర అధికారులు

ఒంగోలులో చడ్డీగ్యాంగ్ కదలికలు

ఒంగోలు నేరవిభాగం: ఒంగోలులో చడ్డీగ్యాంగ్ కదలికలు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్థానిక రైల్వే పైవంతెన సమీపంలోని ఇందిర్రినగర్‌లో అర్ధరాత్రి వేళ ఆపరిచిత వ్యక్తులు నిక్కర్లు వేసుకొని, ముఖాలకు మాస్కులు ధరించి సంచరించారు. స్థానికులా కొన్ని ఇళ్లను పరిశీలిస్తూ సుమారు అయిదారుగురు సభ్యుల మూక ఈ ప్రాంతంలో తిరిగింది. ఇందిర్రినగర్ ఒకటో లైనులో వీరి అనుమానాస్పద కదలికలు స్థానికంగా ఒక ఇంటి ఆవరణలోని సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. శుక్రవారం ఉదయం ఈ విషయాన్ని గుర్తించిన సదరు గృహస్థుడు స్థానికుల దృష్టికి తీసుకొన్నారు. తీవ్ర ఆందోళనకు గురైన స్థానికులు పోలీసులకు తెలియజేశారు. దీనికి సంబంధించిన సీసీ ఫుటేజీని వారికి అందజేశారు. ఈ వీడియోలను పరిశీలిస్తున్న పోలీసులు అనుమానిత వివరాలపై ఆరా తీశారు. స్థానికంగా గస్తీని మరింత ముమ్మరం చేస్తామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి సూచించారు.

ఇందిర్రినగర్‌లో సీసీ కెమెరాల్లో నమోదైన అనుమానితులు

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
H.No. 7-1004 A & B, 2వ అంతస్తు, పాలపాల నగర్, 2వ లైన్, మంగమూరు రోడ్, ఒంగోలు – 523 002

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 క్రింద పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు, మున్సిపల్ అఫైర్స్ రేంద్ర ప్రభుత్వము ప్రకటన నెం. S.O. 863(E) తేదీ:14-09-2006 మరియు దాని సవరణలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు M/s. కిషికా గ్రానైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ప్రతిపాదించిన కలర్ గ్రానైట్ మైనింగ్ తవ్వకం సర్వే నెం. 103/P (USH), కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), ప్రకాశం జిల్లా (పూర్వపు బాపట్ల జిల్లా) లలో 0.626 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ కొరకు పర్యావరణ అనుమతి కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్రమైన ఈ దిగువన ఇవ్వబడిన విధముగా ఉన్నవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	**M/s. కిషికా గ్రానైట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** కలర్ గ్రానైట్ మైనింగ్, సర్వే నెం. 103/P (USH), కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), ప్రకాశం జిల్లా (పూర్వపు బాపట్ల జిల్లా), ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెం. 9440703618
2.	ప్రతిపాదిత స్థానిక ప్రదేశము మరియు విస్తీర్ణం	సర్వే నెం. 103/P (USH), కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), ప్రకాశం జిల్లా (పూర్వపు బాపట్ల జిల్లా) విస్తీర్ణం: 0.626 హెక్టార్లు.
3.	సంప్రదింపదవలసిన అధికారిక వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం.	**శ్రీ గొట్టిపాటి మార్క వర్మ,** మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం. 1-165, జి.టి. రోడ్, గణపవరం (గ్రా), నాదెండ్ల (మం), పల్నాడు జిల్లా - 522619. ఫోన్: 9440703618
4.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ. 38 లక్షలు.
5.	కార్యకలాపాల రంగం స్వభావం మరియు సామర్థ్యం	కలర్ గ్రానైట్ మైనింగ్ – సంవత్సరానికి 20,000 క్యూబిక్ మీటర్లు.
6.	ప్రజాభిప్రాయ సేకరణ తేదీ సమయం మరియు ప్రదేశం	**తేదీ: 24.06.2026, (బుధవారం) సమయం: ఉదయం 10.30 గంటలకు. వేదిక:** కొణిదెన సచివాలయం సర్వే నెం. 103/P (USH), కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), ప్రకాశం జిల్లా (పూర్వపు బాపట్ల జిల్లా)
7.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, సదరు ప్రాజెక్టు ప్రాస్ EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరి (తెలుగు & ఇంగ్లీషు) మరియు సాస్ ప్రజలకు అందుబాటులో ఈ క్రింది కార్యాలయాల్లో దంచడమైనది. 1. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా. 2. ముఖ్య జిల్లా పరిపాలనాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిపాలన, ప్రకాశం జిల్లా. 3. రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, అర్టీడీ, ప్రకాశం జిల్లా. 4. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రకాశం జిల్లా. 5. మండల్ సర్వెయర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. 6. జోనల్ ఆఫీసు వారి కార్యాలయం, జోనల్ ఆఫీసు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజాగపటనం. 7. చీఫ్‌కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వారి కార్యాలయం, పర్యావరణం, అటవీ మరియు జలవనరుల మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), థ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా. 8. ప్రాంతీయ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు. 9. తహసిల్దార్ వారి కార్యాలయం, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా. 10. ఎంపీడీవో వారి కార్యాలయం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా. 11. గ్రామ పంచాయతీ కార్యాలయములు కోళవాలపాలెం, సామవరపాడు, కొత్త పుల్లాయపాలెం, ముక్తేశ్వరం, నాగరాజుపల్లి, కొణిదెన గ్రామాలు, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా. 12. గ్రామ పంచాయతీ కార్యాలయం, కొమర్రుపల్లి గ్రామం సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా.	

ప్రజలు సలహాలు అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు ఇబ్బందులు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలో లిఖిత ఆలిచనరూపేణగను లేదా మరుసటి సంబంధిత ప్రజలు, సంస్థలకు, పర్యావరణ బృందాలకు ఈ పత్రికా ప్రకటన ప్రభావితం చెందే ప్రజలకు లేదా మరియు ఆళగంలతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను **roogl-ap1@appcb.gov.in** లో రు-మెయిల్ చిరునామా లేదా ప్రజల పూర్వపు కమిటీ ఈ దిగువ సంతకం చేయబడిన ఆధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి సమర్పించవచ్చును మరియు ప్రస్తుత ప్రజా అలుపుబడిన తేది, సమయం మరియు ప్రదేశము నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/- పర్యావరణ ఇంజనీరు (FAC)
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ప్రదేశం : ఒంగోలు
తేది : 21-05-2026

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ బ్రాంచ్ (08999), సినిమాస్ కాంప్లెక్స్ మాల్ ప్రకాశం, ఒంగోలు

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఋణగ్రహీత పేరు : శ్రీ గుడ్డేటి సాయి తరుణ్, తండ్రి : జి. శ్రీనివాస మోహన్, డి.నెం.37-1-42 (21), అన్నపురెడ్డిపాలెం కాలనీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్	కనీసపు ధర	ధరావత్తు
AP 39 NR 4643	MG MOTOR INDIA / HECTOR GASOLINE 1.5 TCIC CVT S	2022 / STARRY BLACK	రూ. 10,00,000/-	రూ. 1,00,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 10-06-2026 ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 4.00 గంటల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 10-06-2026, ఉ॥ 11.00 గంటల లోపు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలకు రూ.5,000/-లతో గుణింపుతో హెచ్చింపచేయలెను.

నియమ నిబంధనలు : 1) వాహనమును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం నిర్వహించుట మరియు రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనమును అమ్మడం. 2) వేలంపంజేసిన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% శాతంపై నిర్ణయించిన మొత్తం 15 రోజులలోపు చెల్లించి పత్రములు పొందుట కొరకు సదరు పత్రములు సిద్ధంగా కలవు. వేలానికి సంబంధించిన పూర్తి వివరములకు కార్యాలయ పనివేళలలో లేదా వాహనమును చూడదలచిన వారు వాహనమును చూడవలెను. రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) వాహనమును రోపమాను మరియు తీసారం వరకు బ్యాంక్ పనివేళలలో ఉచితే చేసుకోగలరు. 5) అమ్మకం మొత్తం వాహనమును సమర్పించిన రోజున సిబంధనల కొరకు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration సందర్శించి లేదా సి. నెం: + 91- 8391290290, మెయిల్ ఐడీ: support.Baanknet@psballiance.com సందర్శించి వారినుండి పాస్‌వర్డ్ పొందగలరు. 6) వాహనమును చూడదలచిన వారు సదరు వారిని సంప్రదించగలరు. వివరాలకు మరియు సలహాలకు వారిని సంప్రదించగలరు.
గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నెం మార్పుచేయడం మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ బుక్‌లు మెయిలింగ్‌ద్వారా బిడ్డర్ చిరునామాకు బ్యాంక్ వారికి ఎటువంటి సంబంధం లేదు. యార్డు బుక్‌లు బిడ్డర్ భరించవలెను. "వరలకు మరియు సలహాలను సంప్రదించగలరు.
వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: శ్రీరామ్ ఆటోమోటివ్ యార్డు, దొడ్లపర్చూడు గ్రామం, చుట్టపాడు మండలం, ప్రకాశం జిల్లా.
తేది : 22-05-2026, ప్రదేశం : ఒంగోలు సం/- అథీకృత అధికారి, SBI, టౌన్ బ్రాంచ్, ఒంగోలు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల మెయిన్ బ్రాంచ్ (01009), చీరాల, బాపట్ల జిల్లా

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

1) ఋణగ్రహీత పేరు : శ్రీ దేవరకొండ సోమశేఖర్, తండ్రి : నరసింహారావు, డి.నెం.135, వీధి నెం.900, ఎరుకుల వారి వీధి, గొట్టిపాలెం, చీరాల, చీరాల, బాపట్ల జిల్లా - 523157.

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్ / కి.మీ	కనీసపు ధర	ధరావత్తు
AP 39 LZ 2451	HONDA AMAZE MMC1.2 MT - (I-VTEC) / PETROL	2022 / Metallic Grey / 44780 Kms	రూ. 4,00,000/-	రూ. 40,000/-

వాహనము తనిఖీ చేయు ప్రదేశం: తిరుచుల పార్కింగ్ యార్డు, పేళ్లూరు, ఒంగోలు.

2) ఋణగ్రహీత పేరు : శ్రీమతి గుడిపాటి పద్మిని, భర్త : వెంకట లక్ష్మణ కుమార్, 1-22-25/1, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, శ్రీరామ్ నగర్, గాంధీ నగర్, చీరాల, బాపట్ల జిల్లా - 523155.

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల